క్లుప్తంగా

350 మందికి ఉచిత కంటి పరీక్షలు



కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం : బ్రాండిక్స్ అపారెల్ సిటీలో ఆదివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 350 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 265 మందికి కళ్లద్దాలు అందజేశారు. 80 మంది మందులు అందజేశారు. 20 మందికి కాటరాక్ట్ సర్జరీ అవసరమని సూచించారు. శిబిరానికి విచ్చేసిన వారికి భోజనం, అల్పాహారం, మజ్జిగ అందజేశారు.

ఘనంగా సీతారాముల పెళ్లిరాట



మూలపేటలో సీతారాముల పెళ్లిరాటలో భక్తులు

మునగపాక : మూలపేటలో ఆదివారం సీతారాముల వారి పెళ్లిరాట మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాటమహోత్సవం నిర్వహించారు. వేపచెట్టుకు పసుపు, కుంకుమ అద్ది వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ పెళ్లిరాటను వేడుకగా నిర్వహించారు. సర్పంచ్ బీశెట్టి గంగప్పలనాయుడు, గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎంపీ బాబూరావుకు సత్కారం



కోటవురట్లలో రాజ్యసభ సభ్యుడు బాబూరావును సత్కరిస్తున్న నాయకులు

కోటవురట్ల: రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన గొల్ల బాబూరావును కోటవురట్లలో ఆదివారం జరిగిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎంఈ చైర్మన్ డి.వి. సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్ సీతారామరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆర్.ఎస్ రామచంద్రరాజు, పార్టీ నాయకులు పెద సీతబాబు, ఆర్.ఎస్.సత్యనారాయణరాజు, శ్రీపతిరాజు, డి.బి.వి.రాజగోపాలరాజు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కంబాల జోగులు పర్యటన

ఎస్.రాయవరం : మండలంలో పెనుగొల్లు, ధర్మవరం, లింగరాజుపాలెం గ్రామాల్లో సోమవారం పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు తెలిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రచారం ముందుగా పెనుగొల్లు గ్రామంలో ప్రారంభం అవుతుందని చెప్పారు.

చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలి



మునగపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మునగపాక : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి కోరారు. ఆదివారం రాత్రి మునగపాకలో వైఎస్సార్‌సీపీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, రమణమూర్తి రాజులను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. మోసపూరిత హామీలతో ముందుకొస్తున్న చంద్రబాబు అండ్ కోకు గుణపాఠం చెప్పాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ గణేష్, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కంబాల జోగులు తదితరులు



పాయకరావుపేట : పెదరాంభద్రపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కంబాల జోగులు



పాయకరావుపేట : ప్రభుత్వ హైస్కూల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో జడ్పీటీసీ సూరిబాబు, దగ్గుపల్లి సాయిబాబా

అందరివాడు అంబేడ్కర్

- ఆయన ఆశయ సాధనకు పాటుపడాలి
- పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు
- వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు



గోకులపాడులో పీఆర్‌టీయూ నాయకుల ఆధ్వర్యంలో...

నక్కపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని పాయకరావుపేట సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నక్కపల్లి, కాగిత గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా కీర్తించబడుతున్న అంబేడ్కర్‌ను కేవలం ఒక వర్గానికే పరిమితం చేయరాదన్నారు. అంబేడ్కర్ అందరి వాడన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ అన్ని రకాల హక్కులు కల్పించారన్నారు. ఆయన ఆశయాలను సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, సర్పంచ్ రత్నకుమారి, రాజేష్, పార్టీ నాయకులు తాతబాబు, గోవిందు పాల్గొన్నారు. దేవవరం, చినదొడ్డిగల్లు, చినరామభద్రపురం, ఉద్దండపురం, వేంపాడు, నెల్లిపూడి తదితర గ్రామాల్లో కూడా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

పాయకరావుపేట : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు చిరస్మరణీయమని, ప్రతి పౌరుడు ఆయన ఆశయాలను పాటించాలని, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన పెదరాంభద్రపురం, చిన్న



కోటవురట్ల : రాట్నాలపాలెంలో అంబేడ్కర్ జెండాలతో బైక్ ర్యాలీ చేస్తున్న యూత్ సభ్యులు

నర్సాపురం, అరట్లకోట గ్రామాల్లో గల అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలల వేసి ఘనంగా నివాళిలర్పించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, పెదరాంభద్రపురం సర్పంచ్ గంపల సత్తిబాబు, ఎంపీటీసీ గారా చక్రవర్తి పాల్గొన్నారు.

- పాయకరావుపేట సర్పంచ్ గారా ఉష శ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కంటోన్మెంట్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించి, పంచాయతీ కార్యాలయం వద్ద, లింగాలకాలనీ వద్ద, ఇందిరా కాలనీ వద్ద, రాజీవ్ కాలనీ వద్ద అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిపారు. జెడ్పీటీసీ లంక సూరిబాబు, దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్, రాయి రమేష్, పల్లా విలియేం కేరి, సూరిబాబు, బి.అంబేడ్కర్, డి.నానాజీ పాల్గొన్నారు. మంగవరంలో సర్పంచ్ వంగలపూడి సరస్వతీ రామారావు, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, మాజీ సర్పంచ్ ఆనంద్ తదితరులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.
- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు నివాళిలర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి వేమగిరి లక్ష్మణ్, దళిత నాయకులు నెలపర్తి అర్జున్ పాల్గొన్నారు.
- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పంచాయతీ వార్డు సభ్యులు ధనిశెట్టి మహేష్, పిరాధి రాజు, జగతా శ్రీను, కొప్పిశెట్టి మోహన్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో అంబేడ్కర్ విగ్రహానికి పాత్రికేయులు ఘనంగా నివాళిలర్పించారు.

కోటవురట్ల: అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలో పలు చోట్ల అన్న సమారాధనలు జరిపారు. రాట్నాలపాలెంలో అంబేడ్కర్ డైనమిక్ యూత్ సభ్యులు, అంబేడ్కర్ చిత్రంతో ఉన్న టీషర్టులు ధరించి బైకులపై జెండాలతో ర్యాలీ చేశారు.



పాయకరావుపేట : కంటోన్మెంట్ వద్ద అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సర్పంచ్ గారా ఉష శ్రీ ప్రసాద్

అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. విశ్వజ్ఞాని అయిన అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత పాటుపడాలని కోరారు. సర్పంచ్ బి.అనిల్‌కుమార్, జైభారత్ జయహో ప్రధాన కార్యదర్శి ఎం.త్రిమూర్తులు, యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : ప్రతి ఒక్కరూ విద్యావంతులు అయితే అభివృద్ధి సాధ్యపడుతుందని రాజ్యసభ ఎంపీ గొల్ల బాబూరావు అన్నారు. గుడివాడ గ్రామంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజ్యసభ ఎంపీగా గెలిచి తొలిసారిగా గుడివాడ విచ్చేసిన బాబురావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాన భావంతో జీవించాలని బీఆర్ అంబేడ్కర్ కోరుకునేవారని అన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగానే ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. సర్పంచ్ దూళి శ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేరిచర్ల శ్రీపతిరాజు, పి.పెదఈశ్వరరావు, పేరిచర్ల వెంకటేశ్వరరాజు, జోగిబాబు, అచ్చుతరామరాజు, వర్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పీఎస్ చలం, అంబేడ్కర్ యూత్ పిల్లి వెంకటరమణ, శ్రీరాములు, రాజు పాల్గొన్నారు.

- ఎస్.రాయవరంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, కొరుప్రోలులో హెల్పింగ్ టీమ్ సభ్యులు, పెదగుమ్ములూరులో ఏపీటీఎఫ్, పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ సభ్యులు, గోకులపాడులో పీఆర్‌టీయు నాయకులు, వెంకటాపురం, దార్లపూడి ,భీమవరం, పెనుగొల్లు గ్రామాల్లో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కర్రి ధర్మారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎస్.రాయవరం : గుడివాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న రాజ్యసభ ఎంపీ గొల్ల బాబూరావు



ఎస్.రాయవరం : వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో...



ఎస్.రాయవరం : పెదగుమ్ములూరులో ఏపీటీఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో

గంగపుత్రుల బెంగ తీర్చిన ఘనత జగనన్నదే

- వేట నిషేధ సమయంలో పరిహారం రూ.10వేలకు పెంపు
- రాజయ్యపేట ఎన్నికల ప్రచారంలో కంబాల జోగులు



రాజయ్యపేటలో చేపలు విక్రయించే మహిళలతో మాట్లాడుతున్న జోగులు

నక్కపల్లి : గంగపుత్రుల బెంగ తీర్చి వారిని అన్ని విధాలా ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని పాయకరావుపేట సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ఆదివారం ఆయన మండలంలో డొంకాడ, రాజయ్యపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారన్నారు. ఎస్సీల్లో పుట్టాలని ఎవరు కోరుకుంటారని గతంలో చంద్రబాబు వ్యాఖ్యానించారని, ఇప్పుడు ఎన్నికలు రాగానే బీసీలు, ఎస్సీలు అంటూ సవతి తల్లి ప్రేమ ఒలక బోస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం రాజయ్యపేటలో రూ.24 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటరు మంజూరు చేసిందని, దీనికి కేంద్రం నుంచి అన్ని అనుమతులు వచ్చాయని తెలిపారు. ఎన్నికల అనంతరం పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రచారంలో భాగంగా రాజయ్యపేటలో చేపలను విక్రయిస్తున్న మత్స్యకార మహిళల వద్దకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం వేటనిషేధ సమయంలో రూ.10వేలు ఆర్థిక సాయంగా అందిస్తోంది కదా అందుతోందా? అని ప్రశ్నించగా సక్రమంగానే అందుతుందని వారు బదులిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు తాతబాబు, సర్పంచ్ కొండలరావు, ముసలయ్య, ఎంపీటీసీ తిరుపతిరావు, పార్టీ సీనియర్‌నాయకులు ఎస్.గోవిందు, బాబూరావు, నాగేశు, అప్పలరాజు , మైలపల్లి సూరిబాబు, నూకరాజు, వెంకటేష్, తాతీలు, పైడితల్లి, చందిన ప్రసాద్ పాల్గొన్నారు.

గెలుపు కోసం సమష్టిగా పనిచేయండి



కోటవురట్లలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగులును సత్కరించిన నాయకులు

కోటవురట్ల : వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు కోరారు. గొట్టివాడ శివారున ఆదివారం జరిగిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ రామచంద్రరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కుమారరాజా, పెద సీతబాబు, సత్యనారాయణ, శ్రీపతిరాజు, సత్యనారాయణరాజు, రాజగోపాలరాజు, సతీష్‌రాజు, కిషోర్, టి.నారాయణరావు, దొడ్డి రమేష్, మాజీ ఎంపీపీ సాయి, మాజీ జెడ్పీటీసీ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటింటా జగన్ నినాదమే...



ప్రచారం నిర్వహిస్తున్న బొలిశెట్టి గోవిందరావు

ఎస్.రాయవరం : సంక్షేమ సారథి జగన్మోహన్‌రెడ్డి మరో సీఎం కావాలని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం పాయకరావుపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి మద్దతుగా ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏ గడపకు వెళ్లినా జగన్ నినాదం వినపడడంతో ప్రచారానికి వచ్చిన నేతలు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం నిర్వహించారు. కొత్త రేవుపోలవరం, బంగారమ్మపాలెం, లింగరాజుపాలెం గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యం

- రాజ్యాంగ ఫలాలు అందరికీ అందించడమే ధ్యేయం
- ఎమ్మెల్యే కన్నబాబు
- రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులు



యలమంచిలి రూరల్ : అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి రూరల్ : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగుతోందని యలమంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) అభిప్రాయపడ్డారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా దిమిలి రోడ్డు కూడలిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందన్నారు. అంతకు ముందు యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు సత్యగుప్తా, బెజవాడ నాగేశ్వర్రావు, కొక్కిరాపల్లి పీఏసీఎస్ చైర్మన్ మళ్ల కొండబాబు, వియ్యపు గోపి, వేల్పుల శేఖర్‌బాబు, గొంపాని అప్పారావు, ఈరిగిల చంటి తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యలమంచిలి రూరల్ : కొక్కిరాపల్లి అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ మాణిక్యం, సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నృత్యాలు, ప్రదర్శనలు ఇచ్చారు. అంబేడ్కర్‌పై రచించిన పాటలను ఆలపించారు.

అచ్యుతాపురం : అచ్యుతాపురంలో వామపక్షాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. లోకనాథం, రాము, సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు. పూడిమడక, మడుతూరు తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

మునగపా : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, అంబేడ్కరిజమ్ పునాది అసోసియేషన్ కన్వీనర్ రాజాన బుజ్జిబాబు, వైఎస్సార్‌సీపీ నేతలు సంజీవరావు, పిల్లి అప్పారావు, పొలిమేర గణేష్, పెంటకోట సత్యనారాయణ, దిమ్మల శివ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : భారతదేశంలో అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించడానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి బి.ఆర్ అంబేడ్కర్ అని మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు సేనాపతి రాము అన్నారు. ఏటికొప్పాక గ్రామంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. మాజీ సర్పంచ్ కాండ్రకోట చిరంజీవి దళిత నాయకులు, అంబేడ్కర్ అభిమానులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్నం బాబ్జి, అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

-సోమలింగపాలెం ఎస్సీ కాలనీలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుక ఘనంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ నేతలు, దళిత నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కర్రి శివ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గోవింద అయ్యలు నాయుడు, భూలోకనాయుడు, ఆదినారాయణ, యల్లపు శ్రీను,పరమేశ్వరరావు పాల్గొన్నారు.

రాంబిల్లి: అంబేడ్కర్ జయంతి సందర్భంగా కొత్తూరులో దళిత నాయకుడు, న్యాయవాది రామకృష్ణ తదితరులు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. రాంబిల్లిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దేముడునాయుడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



యలమంచిలి రూరల్ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బోదెపు గోవింద్, ఎర్రయ్యదొర



మునగపాక : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



రాంబిల్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



అచ్యుతాపురం జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన వామపక్షాలు



యలమంచిలి : ఏటికొప్పాకలో జయంతి కార్యక్రమంలో రాము, మాజీ సర్పంచ్ చిరంజీవి



యలమంచిలి : సోమలింగపాలెంలో ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



రాంబిల్లి : కొత్తూరులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత నాయకులు



యలమంచిలి : ఏటికొప్పాకలో అంబేడ్కర్‌కు దళిత నాయకుల నివాళి

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

రాంబిల్లి : మండలంలో గోకివాడలో ఆదివారం నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ ఎన్.వి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కన్నబాబురాజు, ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిమిలి పీఏసీఎస్ చైర్‌పర్సన్ సిరసపల్లి రామారావు, సచివాలయ కన్వీనర్ ద్వారపురెడ్డి గోవిందరావు, సేనాపతి సూరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు నందవరపు రాఘవరావు, పంచదార అప్పలనాయుడు, పందల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడికి నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ



కె.వెంకటాపురంలో కొవ్వొత్తులతో గ్రామస్తులు

కోటవురట్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడి ఘటన అత్యంత హేయమైన చర్యగా ప్రజలు మండిపడ్డారు. జగనన్నను రాజకీయంగా ఎదుర్కోలేక ఇంత నీచానికి దిగజారుతారా? అంటూ మహిళలు శాపనార్థాలు పెట్టారు. ముగ్గురు కలిసినా ఒకే ఒక్కడు జగనన్నతో పోరాడలేక అడ్డదారులు తొక్కి దాడులకు పాల్పడతారా? మీకు ఓటుతో బుద్ధి చెబుతాం అంటూ పచ్చమూకపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ జగనన్నకు మేమంతా అండగా ఉన్నామంటూ మహిళలు సంఘీభావం తెలిపారు. సీఎం జగన్‌పై దాడికి నిరసనగా కె.వెంకటాపురంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. దాడికి పాల్పడిన వారిని కఠిన శిక్షించాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ శ్రీరామ్మూర్తి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామాలయ ప్రారంభోత్సవం నేడు

రాంబిల్లి : వెంకటాపురం గ్రామంలో సోమవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠతో పాటు ఆలయ ప్రారంభోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ స్థలదాత, ధర్మకర్త రోమాల మూలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన, భజనలు, కోలాటాలు, తప్పెటగుళ్ల కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

విపత్తుల్లో అగ్నిమాపకశాఖ పాత్ర ఎంతో కీలకం



వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అగ్నిమాపకశాఖాధికారి రాంబాబు

యలమంచిలి : ప్రకృతి వైపరీత్యాల వల్ల, అగ్నిప్రమాదాలు జరిగినపుడు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖాధికారి డి.రాంబాబు కోరారు. స్థానిక అగ్నిమాపక శాఖాధికారి కార్యాలయంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను సిబ్బంది కుటుంబ సభ్యులు, స్థానిక సామాజిక కార్యకర్తలతో కలసి ఆవిష్కరించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు భద్రతపరమైన చర్యలు అనే అంశంపై వారం పాటు అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని రాంబాబు తెలిపారు.

స్ట్రాంగ్ రూములకు ఈవీఎంల తరలింపు

యలమంచిలి రూరల్ : జిల్లా సెంట్రలైజ్డ్ ఈవీఎం గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎంలను ప్రత్యేక వాహనంలో ఆదివారం యలమంచిలి తరలించారు. ఇక్కడ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో వీటిని భద్రపరిచారు. స్ట్రాంగ్ రూము వద్ద ఏఆర్, అగ్నిమాపక, పోలీసు శాఖల సిబ్బందిని కాపలాగా ఉంచారు. ఆదివారం ఉదయం నుంచి ఇక్కడకు వచ్చిన ఈవీఎంల నంబర్ల తనిఖీ ప్రక్రియను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు చేపట్టారు.